నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
బుధవారం
06 ఆగస్టు,2025

# చాట్రాయి మండల విద్యాశాఖ అధికారిగా మాసగిరి శ్రీనివాస్ నియామకం

**దెందులూరు ఆగస్టు 5 నవభూమి :** ఏలూరు కోటదిబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్(ఏపీ ఎస్ పి ఏ ) ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ మాసగిరి శ్రీనివాసరావు పనిచేస్తున్నారు. ఏలూరు జిల్లా చాట్రాయి మండల విద్యాశాఖ అధికారిగా నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందుకున్న సందర్భంగా, మాసగిరి శ్రీనివాస్ కు పలువురు ఉపాధ్యాయులుహృదయపూర్వక అభినందనలు తెలిపారు.గతంలో మాసగిరి శ్రీనివాసరావు గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగులి లిఉపాధ్యాయునిగాపనిచేసే ఇటీవల జరిగినబదిలీలలో కోటదిబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వచ్చియున్నారు. ఈయన విద్యార్థులతో మమేకమై విద్యార్థులను సక్రమమైన మార్గంలో మార్చుతూ క్రమశిక్షణతో తెలుగు ఉపాధ్యాయునిగా ఎంతోమందికి ఆదర్శ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.మాసగిరి శ్రీనివాస్ తెలుగు ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయ సంఘం నాయకునిగా, తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేసినారు, తెలుగు భాషలో ఆయనకున్న ప్రావీణ్యతతో అనేక మందికిలి (లిసుమారు 100 మందికి పైగాలి) లిపదవీ విరమణ సన్మాన పత్రాలు రాయటం జరిగినది, క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయునిగా విద్యార్థులను ఉన్నత విలువలతో, ఉన్నత బాటలో శిక్షణ ఇవ్వడంలో సిద్ధహస్తులు, ఈయన భార్య శ్రీమతి నాగేశ్వరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా, ఈయన కుమార్తెలు కుమారి అంజులదేదీప్య, కుమారి కృష్ణప్రియఇద్దరు కూడా ఉన్నతమైన వైద్య వృత్తిలో ఎండి లుగా ఉన్నారు.చాట్రాయిలో పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీ మాసగిరి శ్రీనివాస్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను జిజేఏ స్టీవెన్,స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, పలు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు



# తప్పనిసరిగా బిడ్డలకు తల్లిపాలు ఇవ్వాలి



**దెందులూరు.ఆగస్టు 5 నవభూమి:** అప్పుడే పుట్టిన బిడ్డకు నుండి ఆరు నెలల వరకు తప్పనిసరిగా బిడ్డలకు తల్లిపాలు ఇవ్వాలని శ్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా పిడి శారద అన్నారు. మంగళవారం దెందులూరు మండలం దోసపాడు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐ సి డి ఎస్ పెదపాడు ప్రాజెక్టు పరిధిలో గల పోతునూరు సెక్టార్ దోసపాడు అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మేడం శ్రీమతి శారద హాజరైనారు.ఈ కార్యక్రమంలో తల్లిపాల ఆవశ్యకతను గురించి తెలియజేశారు తల్లిపాలు బిడ్డకి మొదటి టీకా,తల్లిపాలు బిడ్డ యొక్క హక్కు, తల్లిపాలు తీసుకోవడం వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలు గురించి, తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులకి కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం, తల్లిపాలలో మాంసకృతులు విటమిన్లు క్యాల్షియం ఇతర ఖనిజలవణాలు పుష్కలంగా లభిస్తాయి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు తల్లులు, ఏఎన్ఎం శ్రీమతి పి వైశాలి, ఎం ఎల్ హెచ్ పి శ్రీమతి కావేరి అంగన్వాడీ కార్యకర్తలు శ్రీమతి అనిత, మేరీ రత్న అంగన్వాడి సహాయకులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# చల్ల చింతలపూడి పెరుగుగూడెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం






**దెందులూరు ఆగస్టు 5 నవభూమి :** రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించాలని దెందులూరు ఉద్యానవన శాఖ అధికారి బి కరణ్, దెందులూరు వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, మాజీ వైస్ ఎంపీపీ నాగన బోయిన సత్యనారాయణ, గ్రామ టిడిపి అధ్యక్షులు వేమన రాము గౌడ్ రైతులతో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు సబ్సిడీలను వ్యవసాయ ఉద్యానవ శాఖలకు అందిస్తున్న రాయితీలను రైతులకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పోలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు

# పొలం పిలుస్తోంది




**ఉరవకొండ 06 నవభూమి:**విడపనకల్లు మండలంలో చీకటిగురికి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో కంది పొలాలను పరిశీలిస్తూ ప్రస్తుతము ఎదుగుదల దశలో ఉన్నదని ఏమైనా ఆకు తినే పురుగు ఉన్నట్లయితే వేప నూనె 5 స్ప్రే చేయాలని సూచించడమైనది అదేవిధంగా ఇన్సూరెన్స్ ఈనెల ఆఖరి వరకు పొడిగించబడింది కాబట్టి రైతులు ఈ పంట చేసుకొని ఇన్సూరెన్స్ కామన్ సర్వీస్ సెంటర్ లో గానీ లేదా మీ సేవలో సెంటర్లో గానీ కట్టుకోవాలని సూచించడమైనది .ఈ కార్యక్రమంలో ఏవో పెన్నయ్య,ఏఈఓ కైలాష్ ,వి ఏ షేక్షావలి మరియు రైతులు పాల్గొన్నారు.

# దెందులూరు నర్సింగ్ కాలేజీలో మానసిక ఆరోగ్యంపై ప్రోగ్రాం

**దెందులూరు ఆగస్టు 5 నవభూమి :** దెందులూరు నర్సింగ్ కాలేజీలో మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రోగ్రాంలో భాగంగా కళాశాల విద్యార్థులకు అవాగాహన కార్య క్రమం ఏర్పాటు చేయటం జరిగింది.దీనిలో ఏలూరు జిల్లా డాక్టర్. పాల్ సతీష్ , డాక్టర్ హన్నా కోమలి, సైకాలజిస్ట్ శ్రీనివాస్ . సోషల్ వర్కర్ స్వామి పాల్గొనటం జరిగింది.పాల్ మాట్లాడుతూ stressని ఏవిధంగా తగ్గించుకోవాలో, అదేవిధంగా మానసిక ఆరోగ్యం గూర్చి వివరించటం జరిగింది. మానిసిక వ్యాధుల లక్షణాలు అయిన కోపం, చిరాకు, అతినవ్వు, అతి ఏడుపు మొదలైన వాటి గూర్చి వివరించటం జరిగింది. మానసిక వ్యాధులను గుర్తించటం, వాటి నివారణ చర్యల గూర్చి వివరించటం జరిగింది.stress management గురించి తెలియపరిచారు. అత్యవసర సమయాల్లో 14416 టోల్ ఫ్రీనెం ద్వారా కౌన్సిలింగ్ పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో correspondent నూకరాజు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొనటం జరిగింది.




## కూటమి ప్రభుత్వంలో మహిళలపై

# దాడులు,అఘాయిత్యాలు పెరిగిపోయాయి

- మహిళలకు అందుబాటులో ఉండే దిశా చట్టాన్ని నాశనం చేశారు
- మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్



**అనంతపురం ఆగస్టు 05 నవభూమి బ్యూరో** :నేడు పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు , వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి నేతలు మహిళలపై చేస్తున్న దౌర్జన్యాలను ఖండిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ.. పాలుపోసిన చేతిని కాటేసిన పాము మాదిరి ఓట్లేసి గెలిపించిన మహిళల మీదనే టీడీపీ నేతలు దారుణాలు చేస్తున్నారు.రాష్ట్రంలో ఆడబిడ్డలమీద జరుగుతున్న అఘాత్యాలు చూస్తుంటే అసలు మనం ఆంధ్రప్రదేశ్ లో ఉన్నామా అరాచకపాలనలో ఉన్నామా అనే సందేహం కలుగుతోంది. మహిళలకు ఆఫీసులు..స్కూళ్లు.. ఊళ్లు అనే తేడా లేకుండా ఎక్కడా భద్రత లేదు..ఆఖరుకు తెలుగుదేశం నాయకులు కూడా రాక్షసుల అవతారమెత్తి మహిళల ఉసురు పోసుకుంటున్నారు..మహిళలకు అందుబాటులో ఉండే "దిశా" చట్టాన్ని సర్వనాశనం చేశారన్నారు.టీడీపీ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మహిళతో అసభ్యంగా ప్రవర్తించారు..ఆ వీడియో గురించి మాట్లాడటానికి ఒక మహిళగా నాకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు.. మహిళల కోసం గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దిశా యాప్ ను ఏర్పాటుచేసి మహిళలకు గత వైసిపి ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. మహిళలకు వైసీపీ ప్రభుత్వంలో పెద్ద పీటవేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలపై దాడులు పెరిగి పోయాయి అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవలేదని రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15వ వరకు హర్ ఘర్ తిరంగ

# ప్రచారాన్ని ఘనంగా నిర్వహించాలి



**అనంతపురం, ఆగస్టు 05 నవభూమి బ్యూరో** :అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగ ప్రచారాన్ని ఘనంగా నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. అన్ని శాఖలతో సజావుగా సమన్వయం కోసం జిల్లా పర్యాటక అధికారి ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వ సూచనలను పాటిస్తూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలని నిర్వహించాలని సూచించారు.ఈనెల 5వతేదీన జిల్లా అధికారి నియంత్రణలో జాతీయ జెండాలతో సెల్ఫీ ఫోటోలు తీయడం, సిబ్బంది అందరితో సెల్ఫీ అప్‌లోడ్ చేయడం చేయాలి.ఈనెల 6వతేదీన దేశభక్తి గీతాల నిర్వహణ, దేశభక్తి నాటకం/మోనో యాక్షన్ ప్రదర్శనలు, పాఠశాల, కళాశాలలలో తిరంగ గీతం వాయించడం. తిరంగ ప్రేరేపిత కళతో పాఠశాల గోడలు మరియు బోర్డులను అలంకరించడం, పాఠశాలలు మరియు అన్ని బహిరంగ ప్రదేశాలలో తిరంగ ప్రదర్శన, తిరంగ చరిత్రపై క్విజ్ విద్య కార్యక్రమాలు నిర్వహించడం, తిరంగ రాఖీ తయారీ పోటీలు మరియు వర్క్‌షాప్‌లు త్రివర్ణ థ్రెడ్‌తో కూడిన ఏదైనా కార్యాచరణ చేపట్టడం చేయాలి. డిఈఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చేయాలి.ఈనెల 7వతేదీన తిరంగా ర్యాలీలు నిర్వహించాలి. జిల్లా అంతటా స్వయం సహాయక సంఘాలు తిరంగ మేళా నిర్వహణ. తిరంగ రంగు థీమ్ వస్తువుల అమ్మకంసెల్ఫీ బూత్‌ల ఏర్పాటు చేయాలి. వీటిని డిఆర్డీఏ పిడి ఆధ్వర్యంలో చేపట్టాలి.ఈనెల 8వ తేదీన అనంతపురంలో రన్/మారథాన్‌తో తిరంగ కచేరీ నిర్వహణ. తిరంగ డోర్ టు డోర్ సందేశాన్ని యువత స్వీకరించమని ప్రోత్సహించండి ఇతరులు జెండాను ఎగురవేయడానికి మరియు తిరంగ సెల్ఫీలను అప్‌లోడ్ చేయడానికి ప్రేరేపించండి. హెచ్ జి టి వెబ్‌సైట్ కంప్లైయన్స్ నుండి వాలంటీర్ సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి. ఆగస్టు 15న జరిగే వేడుకలకు జాతీయ జెండా ఎగురవేయాలి. వీటిని డిఎస్డిఓ ఆధ్వర్యంలో నిర్వహించాలి.ఈనెల 11వతేదీన టాప్ 10 వాలంటీర్లను ఆహ్వానించండి. అన్ని ప్రభుత్వ భవనాలు, స్మారక చిహ్నాలు, వంతెనలు, మార్కెట్లు, హోటళ్ళు, ఆనకట్టలు మరియు వీధులకు మూడు రంగుల లైటింగ్ మరియు అలంకరణలు చేయాలి.ఈనెల 12వతేదీన 2023లో నిర్మించిన శిలాఫలకాల వద్ద స్థానిక నాయకులు మరియు ఎన్ఆర్ఈజీఎస్వేతనదారులతో జాతీయ జెండా ఎగురవేయడం ప్రారంభించాలి. స్వచ్ఛ భారత్ మిషన్ మరియు జల్ జీవన్ మిషన్ కింద గ్రామాలు/గ్రామ పంచాయతీలలో వరుస కార్యకలాపాలను నిర్వహించడం. కమ్యూనిటీ క్లీన్ అప్ డ్రైవ్‌లు, వాష్ ఆస్తుల శుభ్రత, అవగాహన కార్యకలాపాలు, నీటి సంరక్షణ మరియు కీలకమైన వాసిహ్ మౌలిక సదుపాయాలు, అమృత్ సరోవర్లు, ప్రజా ప్రదేశాలలో జెండా ఎగురవేత వేడుకలు చేయాలి. డ్వామా పిడి వీటిని మానిటర్ చేయాలి.ఈనెల 13వతేదీన తిరంగ నివాళి..స్థానిక కార్యక్రమాలు, తిరంగ ర్యాలీలు లో ధైర్యవంతులైన హృదయాలను/స్వాతంత్ర్య సమరయోధులను వారి కుటుంబాలను గౌరవించడం చేయాలి. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమం చేపట్టాలి. ప్రధాన బహిరంగ ప్రదేశాలలో గీతం మరియు దేశభక్తి గీతాలు, తిరంగ యాత్రలను నిర్వహించండి.చేతుల్లో మూడు రంగుల వస్త్రాలు/జెండాలను చాలా పొడవుగా పట్టుకుని, పొడవైన మానవ గొలుసును సృష్టించండి.ఈనెల 14వతేదీన జిల్లా మండలం/గ్రామం/వార్డు కార్యదర్శులు తిరంగ యాత్రని డిపిఓ నిర్వహించాలి.ఈనెల 15వతేదీన జిల్లాలోని అన్ని విభాగాలు జాతీయ జెండాను ఎగురవేయడం చేయాలి. జిల్లాలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలను విజయవంతం చేయాలి.

## బుక్కపట్నం చెరువు కింద

# ముంపు రైతులను ఆదుకోండి

- ముఖ్యమంత్రి చంద్రబాబును లేఖ ద్వారా కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన సమస్యపై స్పందించిన సిఎం కార్యాలయ అధికారులు

**అనంతపురం ఆగస్టు 05న భూమి** :శ్రీసత్యసాయి జిల్లాలో అతిపెద్ద చెరువు అయిన బుక్కపట్నం చెరువులో నీటి ముంపుకు గురై భూములు కోల్పోయి జీవనాధారం కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీ ప్రత్యేకంగా కోరారు. ఈమధ్య జులై 9న ముఖ్యమంత్రి కి బుక్కపట్నం చెరువు కింద ముంపురైతులకు సంబంధించిన సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తన లేఖ ద్వారా ప్రత్యేకంగా విన్నవించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి తన ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవి ద్వారా రాష్ట్ర భూ పరిపాలక రెవిన్యూ ప్రత్యేక కార్యదర్శికి సంబంధిత ముంపుకు గురై భూములు కోల్పోతున్న రైతులకు నిర్దేశించిన కాలంలో చర్యలు తీసుకోవాలని తెలియజేసినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కార్యాలయం తెలిపింది. పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్కపట్నం చెరువులో హంద్రీనీవా కాలువ ద్వారా 0.77 టీఎంసీ నీరును కృష్ణా జలాలతో నింపడంతో ఆ చెరువు కింద ఏడాదికి 3 పంటలు సాగు చేసుకుని జీవనాధారం పొందుతున్న పలువురు రైతులు పక్కాపట్టా భూములు మునిగిపోయి, వారి జీవనోపాధి పూర్తిగా దెబ్బతింది. ఈభూములు వారసత్వమైనవే కాకుండా, ప్రభుత్వ రికార్డుల్లో నమోదు అయి రైతు బీమా, రుణాలు, సబ్సిడీలకు అర్హత పొందినవి. ఈ చెరువు కింద సుమారు 450 కుటుంబాలు జీవనం పొందుతున్నాయి. ఇందులో నీటి మునిగిన తర్వాత సుమారు 150 కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇందులో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకొచ్చాయి. ఈనేపథ్యంలో, నీటమునిగిన భూములను ల్యాండ్ అక్విజిషన్ చట్టం ప్రకారం స్వాధీనం చేసుకొని, రైతులకు ప్రభుత్వం తగినపరిహారం అందించి. పునరావాసం, మానసిక, సామాజిక భద్రతా సహాయాన్ని వెంటనే కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వినతిపత్రం ద్వారా విన్నవించారు. సదరు లేఖను పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయ ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విన్నపం మేరకు సదరు అర్జీని భూ పరిపాలన ముఖ్య కార్యదర్శికి అందించి వీటిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని రెవిన్యూ శాఖను కోరినట్లు అందుకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి వెల్లడించారు.





# సుపరిపాలనపై తొలి అడుగు పర్యటన





**దెందులూరు, ఆగస్టు 5 నవభూమి :**కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం కొక్కిరపాడు, వేంపాడు , దాసరిగూడెం గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో–తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నాను. ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాను. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చాను. మోటార్ సైకిల్ పై గ్రామాలలో పర్యటిస్తూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# కామాక్షి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కుటుంబ సభ్యులు



**అనంతపురం ఆగస్టు 05 నవభూమి :**కంచి కామాక్షి అమ్మ వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి , పివికేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కుమార్తె వన్షా, కుమారుడు వియన్, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి సౌభాగ్యరాణి . ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అక్కడినుండి ఆలయ ప్రధాన అర్చకులు అయినటువంటి శ్రీ నటరాజా శాస్త్రి ని ఆయన గృహంలో కుటుంబ సమేతంగా కలసి వారితో ఆశీర్వాదాలుతీసుకొన్నారు.

# ఏలూరు టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావుపై వచ్చిన అవినీతి ఆరోపణలపై సమగ్రత దర్యాప్తు చేయాలి

## ఏలూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్మెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వారి కార్యాలయ ఇంచార్జ్‌కు ఫిర్యాదు చేసిన దళిత సేననాయకులు

**దెందులూరు ఆగస్టు 5 నవభూమి :** ఏలూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ పోలీస్ వారి కార్యాలయ ఇన్చార్జ్ డిఎస్పి శ్రీ యస్ వెంకటేశ్వరరావు గారిని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మరియు దళిత సేన ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ దళిత సేన జిల్లా జనరల్ సెక్రెటరీ లక్క పాము చంటి కలిసినారు సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ ఏలూరు నగర కార్పొరేషన్ లో టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు పై వచ్చిన అవినీతి ఆరోపణపై సమగ్రత చేయాలని 2024 ఏప్రిల్ నుండి ఇప్పటివరకు ఏలూరు టౌన్ ప్లానింగ్ సెక్షన్ వారు వివిధ కట్టడాలకు మంజూరు చేసిన ప్లాన్ అప్రూవల్ సంబంధించి అక్రమ కట్టడాలు నిర్మాణాలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలకు అత్యధిక మొత్తంలో లక్షల రూపాయలలో డిమాండ్ చేసి వసూలు చేసినట్లుగా ప్రభుత్వానికి చెందవలసిన లక్షలాది రూపాయలు గండి కొట్టి టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు అవినీతి కి పాల్పడినట్లు అవినీతి ఆరోపణలు వచ్చిన మీదట అదేవిధంగా కోర్టు ఆర్డర్ లో ఉన్న కట్టడాల వద్దకు వచ్చి వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు అదేవిధంగా ప్లాన్ అప్రూవల్ అవసరంలేని కట్టడాల వద్దకు వచ్చి లక్షల రూపాయలలో లంచాలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చిన మీదట తక్షణమే టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు అవినీతి ఆరోపణపై సమగ్ర దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది






# అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఇంటికి వద్దు: సిపిఎం

**మాడుగుల ఆగస్టు 6 నవభూమి:**మండలంలో గ్రామాల్లో ఆదాని స్మార్ట్ మీటర్లను ఇంటికి బిగించ వద్దని శంకరం పంచాయితీలో బోడ్డేవు గ్రామంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చెసి నిరసన చేశారు .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు కె.భవాని. మాట్లాడుతూ కరెంటు చార్జీలు భారం ప్రజలపై పడుతుందని గత మూడు నెలలుగా 300 వచ్చి కరెంట్ బిల్లు ఇప్పుడు 1000 నుండి 2000 పైన వస్తుందని ఈ భారాన్ని మోయలేని పరిస్థితులు ఉంటే ఇప్పుడు కొత్తగా ఆదాని స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చి ప్రజలపై మరింత భారం పెరుగుతుంది మీ ఇంటిలో బాగున్న కరెంటు మీటర్ తొలగించి ఆదానికి కంపెనీవారు స్మార్ట్ మీటర్ బిగించడానికి వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త గుట్టు చప్పుడు కాకుండా ముందు కార్యాలయాలకు ఆ తదుపరి వ్యాపార సంస్థలకు షాపులకు మీటర్లు బిగించారు స్మార్ట్ మీటరుకు సెల్ ఫోన్ పద్ధతిలో ముందుగానే డబ్బులు చెల్లించి రీచార్జ్ చేసుకోవాలి ఇంటికి వచ్చి రీడింగ్ తియ్యరు బిల్లు ఇవ్వరు సమాధానం చెప్పే నాధుడు ఉండరు ఇప్పుడు మీ అనుమతి లేకుండా మోసపు మాటలు చెప్పి బెదిరించి మీ ఇంటికి మీటర్ మార్చుతున్నారు ఈ మీటర్ వలన శాశ్వతంగా మనపై విపరీతమైన విద్యుత్ భారాలు పడతాయి బిల్లు ఎక్కువ వచ్చిందని అడిగే హక్కు కూడా ఉండకుండా పోతుందని విద్యుత్ పంపిణీ కూడా ఆధాని లాంటి బడా కంపెనీల చేతిలోకి వెళ్ళిపోతుంది స్మార్ట్ మీటర్ వలన నష్టాలు ప్రమాదాలు గుర్తించండి స్మార్ట్ మీటర్ కు అంగీకరిస్తే పులి బోనులో మన తలపెట్టినట్లే అందుకే ఆదిలోనే అడ్డుకోండి అని సిపిఎం పార్టీ పిలుపునిస్తోంది ఈ కార్యక్రమంలో కోర్రా దేవదాసు. నాగార్జున. విజయశాంతి. నాగేశ్వరరావు. చిన్నారావు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టిడ్కో గృహ మౌలిక వసతులు పరిష్కార దిశగా చర్యలు: కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం.ఆగస్టు5(నవభూమి ప్రతినిధి):**టిడ్కోగృహ సముదాయ లబ్ధిదారులమౌలిక వసతులు సమస్యలు పరిష్కార దిశగా చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ ఆరు మహేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలో ఇల్లు లేని నిరుపేదల కోసం మండల పరిధిలో బోడసకుర్రు గ్రామంలో నిర్మించిన గృహ సముదాయ లబ్ధిదారులతో స్వయంగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు లబ్ధిదారులు పలు సమస్యలు కలెక్టర్కు విన్నవించారు అనంతరం టి ట్కో ఇల్లా గృహ సముదాయాల మౌలిక వసతులను ఆయన నేరుగా పరిశీలించారు త్రాగునీరు సమస్య ఎస్ టి పి సి పురుగు నీరు బయటకు వెళ్లేందుకు మార్గాన్ని సూచించడం టి ట్కో గృహ సముదాయానికి 10 మీటర్ల దూరంలో ఉన్న రోడ్డుకు అదనపు అప్రోచ్ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణానికి భూసేకరణ చేపడతామని తెలిపారు త్వరలో కలెక్టర్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కార దిశగా చర్యలు గైకొంటామని లబ్ధిదారుల సమస్యలన్నింటికీ పరిష్కార మార్గాలు సూచించడం జరుగుతుందని కలెక్టర్ మహేష్ కుమార్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ కె మాధవి .మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్ తాసిల్దార్ అశోక ప్రసాద్. టీడ్కోఏఈ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బీవీ

### దేశాయ్ చెరువులో జలహారతి ఇచ్చిన ఎమ్మెల్యే





**నందవరం ఆగస్టు05 (నవభూమి):**రైతులకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గం శాసనసభ సభ్యులు బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.నందవరం మండలం హాలహర్వి గ్రామంలో స్థానిక దేశాయి చెరువు నందు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,టిడిపి నేతలతో కలిసి దేశాయి చెరువుకు జలహారతి ఇచ్చారు.అనంతరం నీటిని దిగివకు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ రైతులు సంతోషమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని,కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు.ఈ ఏడాది రైతులందరూ సక్రమంగా పంటలు పండించుకోవాలని ఉద్దేశంతో సాగునీటి సరఫరాకు అధికారులు తగిన ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.పంట చివర వరకు సక్రమంగా నీరందే విధంగా చూస్తామని ఎమ్మెల్యే బీవీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో చిన్నకొత్తిలి డిసి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,టీడీపీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయి,టీడీపీ మండల నాయకులు రైస్ మిల్ నారాయణ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ గోపాల్,టీడీపీ మండల కన్వీనర్ మాచాపురం ఖాసీం వలి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు, హాలహర్వి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, మగతి భార్గవ్ యాదవ్, కొండారెడ్డి, చింతకాయల హనుమన్న, కాపు వీరారెడ్డి, ముగతి గ్రామ అధ్యక్షులు నరసింహులు, మంత్రిక రాజు, చాకలి రామకృష్ణ,గ్రామనాయకులు,కార్యకర్తలు,రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్వో ఈబి దేవి ఆకస్మిక తనిఖీ

**అనంతపురం ఆగస్టు 05 నవభూమి:** జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి అనంతపురం నగరంలోని రెండో రోడ్డు లోని ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా ఆషాడే గురించి, ఆశ యాప్, ఈ హెచ్ ఆర్, ల్యాబ్ టెస్ట్ లు, ఫార్మసీ విభాగాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ వచ్చిన పేషెంట్లకు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ ఈ, హెచ్, ఆర్ ని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే నగర ఆరోగ్య కేంద్రం లో అందించవలసిన అన్ని వైద్య సేవలను అంకిత భావంతో అందించాలని ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కావ్య చౌదరి కి ఆరోగ్యకేంద్రం సిబ్బంది కి ఆశా వర్కర్లు కు డిఎంహెచ్వో ఈబీదేవి ఆదేశించారు




### సొసైటీల ద్వారా రైతులకు పూర్తి స్థాయిలో

# యూరియా అందుబాటులో ఉంచండి



**దెందులూరు ఆగస్టు 5 నవభూమి :** "సొసైటీల ద్వారా రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందుబాటులో ఉంచండి" : వ్యవసాయ శాఖ అధికారులకు సూచించన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం పెదపాడు మండలంలోని కొక్కిరపాడు, వేంపాడు, దాసరిగూడెం గ్రామాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటిస్తూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలనను ప్రజలకు వివరిస్తూ స్వయంగా కరపత్రాలను అందజేశారు.లి లిఆపదలో ఆపన్న హస్తమును అందిస్తూ ఇటీవల అనారోగ్య బారిన పడిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను స్వయంగా ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలను స్వయంగా పరిశీలిస్తూ సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అడుగడుగున పూలమాలలతో, పుష్ప గుఛాలతో, శాలువాలతో సత్కరిస్తూ మహిళలు మంగళహారతులతో ఆహ్వానం పలుకుతూ ఘన స్వాగతాలు పలికారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "ప్రజలందరి ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ ఏడాది పాలనను పూర్తి చేస్తుందని ఈ ఏడాది కాలంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే వారందరికీ కూడా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడంతో మహిళలు అంతా కూడా కూటమిపాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, అదేవిధంగా రాబోయే ఆగస్టు 15 నుంచి మరొక హామీని అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా ప్రభుత్వం అందించనిందని తెలిపారు. రైతులకు కూడా పెట్టుబడి సాయాన్ని అందిస్తూ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా తొలి విడత డబ్బులను కూడా రైతులకు జమ చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా దెందులూరు నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలలో స్థానిక రైతులకు అవసరమైన యూరియాను పూర్తిస్థాయి నిల్వలు ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు హబీబ్ భాషా కు ఫోన్ ద్వారా సూచించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సుపరిపాలన అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ధ్యేయంగా ప్రభుత్వం ముందు కొనసాగుతుందని తెలియజేశారు..లిఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత, పెదపాడు మండల పార్టీ అధ్యక్షులు మరడాని రవి , వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు అనిల్ కుమారి సహా పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### మెడకు విద్యుత్ వైర్లు బిగించుకున్న

# నిరసన తెలిపిన అఖిలపక్షం నేతలు

◆ ఆదాని ఆస్తుల పెంపు కోసం స్మార్ట్ మీటర్లు, ప్రజల జేబులు లూటీ చేస్తున్న కూటమి ప్రభుత్వం






**కాశినాయన ఆగస్టు 05 (నవభూమి):** పోరుమామిళ్ల పట్టణంలో స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అఖిలపక్ష ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డౌన్ డౌన్ అన్న నినాదంతో విద్యుత్ కార్యాలయం వరకు నిరసన తెలియజేసి ఏడి రవిచంద్ర కు మంగళవారం వినతి పత్రం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అన్వర్ భాష ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మనోజ్ కుమార్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని వారు కోరారు.మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం , గతంలో పనిచేసిన వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచితే, కూటమి ప్రభుత్వం యధావిధిగానే కొనసాగిస్తుందని. గతంలో ప్రతిపక్షంలో ఉన్నటువంటి టిడిపి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని పెట్టి ఎక్కడ స్మార్ట్ మీటర్లు బిగించిన అక్కడికి వెళ్లి పగలగొట్టమని స్వయాన ప్రస్తుతం విద్యా శాఖ మంత్రి లోకేష్ గారు చెప్పడం జరిగింది. ఇప్పుడు అధికారంలో ఉన్నపుడు గత ప్రభుత్వంలో పెంచినటువంటి విద్యుత్తు చార్జీలను అలానే సాగిస్తూ పేదలను ఇబ్బంది పెట్టడం ఏ మాత్రం తగదని వారన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు చార్జీలు ఎక్కువగా పెంచి పేదలపై భారాన్ని మోపడం తగదని వారు మండిపడ్డారు. ఐదేళ్ల తర్వాత కూడా లోటు వచ్చిందని పేరుతో ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు పేరుతో జనం నుండి వసూలు చేసే విధానాన్ని సంస్కరణలో భాగంగా టిడిపి ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిందని అక్రమ ఒప్పందాలు అవినీతి చర్యలతో ఖర్చులు పెంచి ప్రజల నుండి ఈ సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం అన్యాయం అన్నారు. అదనంగా 3000 కోట్లు ట్రూ ఆఫ్ చార్జీలు గత 36 నెలల నుండి వసూలు చేస్తున్నారు ప్రతినెల అదనంగా 40 పైసల ఇంధన సర్దుబాటు చార్జీల బాదుడు సాగుతూనే ఉంది ఈ ఒక్క సంవత్సరంలోనే 2007 కోట్లు అదనపు భారం వేశారని ఒకవైపున మిగులు ఉందని చెబుతూనే అదనపు సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. వ్యాపారులు చిన్న పరిశ్రమలపై విద్యుత్తు సుంకం యూనిట్కు ఆరు పైసల నుండి 100 పైసలు కు వైసిపి ప్రభుత్వం పెంచింది కూటమి ప్రభుత్వం దాన్ని తగ్గించకపోగా చట్ట సవరణ చేసి భారం కొనసాగిస్తున్నదని అదనపు లోడు పేరుతో డెవలప్మెంట్ చార్జీలు వినియోగదారుల డిపాజిట్ల సాకుతో వేల రూపాయలు దొడ్డి దారిన వసూలు చేస్తూనే ఉన్నారు. ఈ భారాలు అన్నిటిని కప్పిపుచ్చి ?450 కోట్లు చార్జీలు ట్రూ డౌన్ ద్వారా తగ్గిస్తున్నట్లు నమ్మబలుకుతున్నారు ఆదాయాలు పెరగక కరెంటు బిల్లులు కట్టలేక జనం అవస్థలు పడుతున్నారు. అని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ, సఫా, వీరయ్య, చాంద్ భాషా, గురమ్మ, షాహిదా, జ్యోతి, ఆదెమ్మ, సిపిఎం నాయకులు గౌసియా, శ్రీను, రఫాయల్, రాజు, లోర్డు మేరీ,, వ అధిక సంఖ్యలో మండల నాయకులు ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్, ఏఐటీయూసీ, ఇన్సాఫ్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

# అందేలా అధికారులు చూడాలి

◆ విద్యార్థులకు సైకిళ్లు, దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు పంపిణీ ◆ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్











**కొరిశపాడు, ఆగస్ట్ 5 (నవభూమి) :**అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, కూటమి నేతలు బాధ్యత తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కొరిశపాడులో ఆయన పర్యటిస్తూ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మండలంలోని దండు రామకృష్ణారెడ్డి పాఠశాలలో 56 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి, సైకిళ్లతో విద్యార్థుల హాజరు పెరుగుతుందని, డ్రాప్ఔట్స్ తగ్గుతాయని పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థికి డిసెంబర్ నాటికి సైకిల్ అందించడమే లక్ష్యమని తెలిపారు. తమ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ కార్యక్రమాన్ని మద్దతు ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రూ.1.66 కోట్లతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, అంబేద్కర్ నగర్లో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్, రూ.31 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లు ప్రారంభించారు. కొరిశపాడులో 15 మంది దివ్యాంగులకు మోటార్ ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు.మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి, సంక్షేమం రాజకీయాలకు అతీతంగా సాగుతోందన్నారు. వైసీపీ హయాంలో నిలిపివేసిన వితంతు పెన్షన్లు కూటమి ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు. ఇప్పటివరకు 110 మంది దివ్యాంగులకు ఉచితంగా వాహనాలు ఇచ్చామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టేనో గ్రాఫేర్ పరీక్షలు నేటి నుండి 8 తేదీ వరకు..



**దెందులూరు ఆగస్టు 5 నవభూమి :**శ్రీయుత జిల్లా కలెక్టర్, ఏలూరు వారి ఆదేశముల మేరకు దెందులూరు మండలం, వేగవరం గ్రామములోని శ్రీ హేలాపూరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ డిపార్టుమెంటు అఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ గవర్నమెంట్ అఫ్ ఇండియా వారు నిర్వహించుచున్న స్టేనో గ్రాఫేర్ పరిక్షలు 6. తేదీనుండి 8 తేదీ వరకు ఉదయం 9.00 నుండి 7.30 %ూవీ% వరకు నిర్వహించబడును. సదరు పరీక్షా కేంద్రమును ఈ రోజు శ్రీయుత తహసిల్దార్, దెందులూరు వారు పర్యవేక్షించి యున్నారు సిబ్బందికి పరీక్షన నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సూచనలు జారీ చేసియున్నారు

## అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి కృషి

### పర్చూరులో బర్లీ కొనుగోలు కేంద్రం ప్రారంభం





**పర్చూరు,ఆగస్ట్ 5 (నవభూమి):** అన్నదాతల అభ్యున్నతే తన ధ్యేయంగా తీసుకుని, రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ప్రశంసించారు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గుంజి వెంకటరావు. మంగళవారం పర్చూరు మార్కెట్ యార్డు లో యద్దనపూడి మండలానికి చెందిన పొగాకు రైతుల కోసం ఏర్పాటు చేసిన బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం, బర్లీ కొనుగోలు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడులను ఒప్పించి, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేపట్టేలా చేసిన ఎమ్మెల్యే ఏలూరి చొరవను చైర్మన్ కొనియాడారు. పొగాకు బోర్డు పరిధిలో లేని బర్లీ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ సంచలనాత్మక నిర్ణయం దేశ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యద్దనపూడి మండల అధ్యక్షుడు రంగయ్య చౌదరి, నాయకులు సీతయ్య, తారకరామారావు, సుధీర్, వాసు, రాము, చంద్రశేఖర్, నాగబాబు , రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న మార్కాపురం కాంగ్రెస్ నేతలు

**మార్కాపురం, ఆగస్టు 5 (నవభూమి):** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం భాగంగా మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నాయకులు డ్రైవర్స్ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓ నిరుపేద వితంతువు నివాసానికి వెళ్లిన వారు, ఆమె కష్టాలు విన్నారు. భర్త మృతిచెంది మూడు సంవత్సరాలైనా వితంతు పెన్షన్ అందలేదని, వర్షాకాలంలో ఇల్లు కారుతుందని, నాలుగు ఆడపిల్లలతో జీవితం నెట్టుకొస్తున్నానని బాధితురాలు చెప్పడంతో కాంగ్రెస్ నాయకులు స్పందించారు.కార్యక్రమం అనంతరం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం సహా నిత్యావసర సరుకులను అందించారు. ఆయన దాతృత్వాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సైదా ప్రశంసించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, యూత్ నాయకులు షేక్ యూసుఫ్, బిలాల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.





# 3 ఎంపీటీసీ, 2 సర్పంచి స్థానాలు ఏకగ్రీవం

**అమరావతి-నవభూమి:** వైసీపీ అధినేత జగన్‌రెడ్డి ఇలాకాలోని పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నిక అనివార్యమైంది. ఈ రెండు స్థానాలకు 12న పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలను 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ సొంతం చేసుకుంది. పులివెందుల జెడ్పీటీసీ మహేశ్వరరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఒంటిమిట్ట నుంచి జెడ్పీటీసీగా గెలిచిన ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి కడప జడ్పీ చైర్మన్‌గా ఎన్నికై, 2024లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. జెడ్పీ చైర్మన్, జెడ్పీటీసీ పదవులకు రాజీనామా చేశారు. దీంతో ఈ రెండు స్థానాలకు ఉప ఎన్నికల అనివార్యమయ్యాయి. పులివెందుల స్థానం నుంచి మహేశ్వరరెడ్డి తనయుడు హేమంత్ కుమార్ వైసీపీ బలపర్చిన అభ్యర్థిగా బరిలో ఉండగా, టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి పోటీలో ఉన్నారు. దీంతో పులివెందుల ఎన్నికపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానానికి వైసీపీ బలపర్చిన అభ్యర్థిగా ఇరగం సుబారెడ్డి, టీడీపీ బలపర్చిన అభ్యర్థిగా ఎ.ముద్దుకృష్ణా రెడ్డి పోటీపడుతున్నారు. ఇక, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని ముణేంద్రం, పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వేపకారిపల్లి, నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు-1 ఎంపీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా టీడీపీ బలపర్చిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొండెపి, కడియపులంక సర్పంచి స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ టీడీపీ బలపర్చిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# చిరమన పోలేరమ్మను దర్శించుకున్న మంత్రి ఆనం ప్రత్యేక పూజలు





**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 5:** పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం, అమ్మ ఆశీస్సులు తీసుకోవడం మహద్భాగ్యం అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఏఎస్ పేట మండలం చిరమన గ్రామంలో పోలేరమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి ఆనం ఇటీవల నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అనివార్య కారణాల వలన పాల్గొనలేకపోయాను అని తెలిపారు. ఎలాగైనా అమ్మవారిని ఒకసారి దర్శించుకుని వెళ్లాలని ఈరోజు ఆత్మకూరు నుంచి అమరావతికి వెళుతూ మార్గ మధ్యలో అమ్మవారి దర్శనం కోసం రావడం జరిగిందన్నారు. గ్రామంలో అందరిపై ఆ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు నిండుగా ఉండాలని ప్రార్థించాననీ తెలిపారు. ఇటీవలే ఆత్మకూరులో మెగా జాబ్ మేళా ను విజయవంతంగా నిర్వహించామని, ఇదేవిధంగా పెద్ద ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించి మన యువత బంగారు భవిష్యత్తుకు ఆశీస్సులు అందించాలని అమ్మను వేడుకున్నాననీ మంత్రి ఆనం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలేరమ్మ అమ్మవారి ఆలయం పునరుద్ధరణ కార్యక్రమం నిర్వాహకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి నారసింహారెడ్డి దంపతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు బజార్ లోనే కూరగాయలు, ఆకుకూరలు విక్రయాలు జరపాలి

### మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి



**బాపట్ల - నవభూమి:** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని శ్రీ.నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్ ప్రాంతములోని రైతు బజార్ దగ్గర కూరగాయలు, ఆకుకూరలు విక్రయించు విక్రయదారులు మార్కెట్ ప్రధాన మార్గము లో రోడ్లపై విక్రయాలు నిర్వహిస్తూ ప్రజలు నడక మార్గమునకు, వాహనాల రాకపోకలకు అడ్డుగా ఉండి ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నారు. గడచిన కొన్ని రోజుల నుండి పలుమార్లు పురపాలక సంఘ సిబ్బంది వారికి రోడ్లపై వ్యాపారాలు నిర్వహించవద్దని రైతు బజార్ లో మాత్రమే నిర్వహించాలని తెలియజేసిన మరలా రోడ్లపైనే నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రజల నుండి వస్తున్న అనేక ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదేశాలను అనుసరించి మంగళవారం తెలవారుజామున నుండి పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది, రెవిన్యూ విభాగ సిబ్బంది, పారిశుధ్య విభాగ సిబ్బంది విక్రయదారులను రోడ్డుపై నుండి రైతు బజార్ లోనికి తరలించడం జరిగినది. అనంతరం రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సదరు రైతులతో మాట్లాడుతూ ఇకపై మార్కెట్ రోడ్డు లో వ్యాపారాలు నిర్వహించవద్దని కేవలం రైతు బజార్ లో మాత్రమే విక్రయాలు చేయాలని రైతులకు సూచించారు. మీరు ఈ విధంగా రోడ్లపై వ్యాపారాలు నిర్వహించడం వలన ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని వారికి తెలియజేశారు. కావున ఈ యొక్క సూచనలు అతిక్రమించి మరలా రోడ్లపై వ్యాపారాలు నిర్వహించిన యెడల పోలీసు వారి, మునిసిపల్ చట్టాలను అనుసరించి తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ జి రఘ్నునాథ్ రెడ్డి హెచ్చరించారు.

# జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలు తీర్చండి

**ఆత్మకూరు-నవభూమి ఆగస్టు 5:** ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తూ జీతం లేకుండా పని చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని ఆత్మకూరు ప్రాంత జర్నలిస్టులు ఆర్డీవో బి పావని నీ కోరారు ప్రపంచ. జర్నలిస్టుల కోరికల దినోత్సవం సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ను ఆత్మకూరు ఆర్డీవో బి.పావని కి ఆత్మకూరు ప్రాంత జర్నలిస్టులు సమర్పించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు డివిజన్ కేంద్రంలో ఆత్మకూర్ ఆర్డీవో బి పావని ని కలిసి నేడు జర్నలిస్టు కోరికల దినోత్సవం సందర్భంగా తమ అవసరాలు సంబంధించిన పలు అంశాలతో వినతి పత్రం అందించారు . ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాఖ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి సంయుక్త కార్యదర్శి సుకూర్, పలు మండలాల సభ్యులు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు , ఆత్మకూరు ప్రాంత కార్యవర్గలు సభ్యులు, నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అందరూ ఆర్డిఓ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా జర్నలిస్టు లకు సంబంధించిన వారు సమస్యలను అవసరాలను ఆర్డిఓ కి వివరించారు.. జర్నలిస్టులు అందించిన వినతిపత్రం పరిశీలించి తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆమె తెలిపారు..ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు,నాయకులు నాగిరెడ్డి వెంకటేశ్వర్లు, సయ్యద్. షూకుర్ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడారు. నేను ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు 20 సంవత్సరాలు దాటినా జర్నలిస్టులకు గౌరవ వేతనం 7000 తోపాటు, ఒక హెక్టారు సాగుభూమి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చాంద్బాషా ఆనంద్ శ్రీనివాసులు నరసింహులు రాజశేఖర్ శివ నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను

# అంగరంగ వైభవంగా నిర్వహించండి

- ◆ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు పటిష్టఏర్పాట్లు చేయండి
- ◆ జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**అనంత పురం ఆగస్టు 05 నవభూమి బ్యూరో:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసి అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆగస్టు 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరగనున్న వేడుకల సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, పరేడ్ గ్రౌండ్‌లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బారికేడింగ్, వైట్ వాష్ తదితర ఏర్పాట్లను చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని పుట్టపర్తి మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆహ్వాన పత్రికలు, ప్రోటోకాల్ అంశాలపై జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖ, వ్యవసాయము, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డియంహెచ్ఓ, ఆప్కో, చేనేత, తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల కు సంబంధించి సకటాలను ఏర్పాటు చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశిస్తూ..ఇందుకు డ్వామా పిడి, జి ఎస్ డబ్ల్యు ఎస్ నోడల్ అధికారులను ఓవర్ అల్ ఇంచార్జి గా నియమించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ అధికారిని ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీసుల మార్చి ఫాస్ట్ లో ఎన్ సిసి కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, స్థానిక ఆర్డీవో సువర్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి

# చర్యలు తీసుకుంటాం





**బాపట్ల - నవభూమి :** రాష్ట్రంలో అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించ డానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండల కేంద్రంలోని దండు రామకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలో 56 మంది విద్యార్థినివిద్యార్థుల కు సైకిళ్లను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మాట్లాడుతూ పాఠశాలకువిద్యార్థులు ఉత్సాహంగా రావడానికి సైకిళ్లు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన అన్నారు. నాణ్యత గల హీరో కంపెనీ 4వేల500 రూపాయ ల విలువైన సైకిళ్లను అందిస్తున్నామని ఆయన చెప్పారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ శాతం లేకుండా విద్యార్థులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. అద్దంకి నియోజకవర్గంలో 2వేల మందికి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయడం లక్ష్యంగా నిర్ణయించు కున్నామని అని చెప్పారు. అద్దంకి నియోజకవర్గంలో 2వేల మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయడానికి సుమారు 5 కోట్ల రూపాయల మేర నిధులుఅవసరం అవుతాయని ఆయన చెప్పారు. పాఠశాలలో చదువుకునే 6 నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల కు రెండు జతల యూనిఫామ్ లను ప్రభుత్వం ఉచితంగా అందజేయడం జరిగింది అన్నారు. తల్లికి వందనం పథకం క్రింద ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 13 వేల రూపాయల వంతున తల్లుల ఖాతాలకు జమ చేయడం జరుగు తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించ డానికి కొరిశపాడు మండల కేంద్రంలో 1.66 లక్షల రూపాయలతో ప్రభుత్వప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. త్వరలో సంతమాగులూరు, ప్రాసంగలపాడు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. కొరిశపాడు మండల కేంద్రం నుండి పొలాలువెళ్ళడానికి ఆరు డొంక రోడ్లను ఏర్పాటు చేశామని అనిఆయన చెప్పారు. అంబేద్కర్ కాలనీలో 60 లక్షల రూపాయల తో అంతర్గత సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేశామని మంత్రి చెప్పారు. కొరిశపాడు మండలంలో విద్యుత్ సమస్యలు రాకుండా శాశ్వతమైన చర్యలు తీసుకున్నామని మంత్రి చెప్పారు. అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ కార్యక్రమం క్రింద నిధులు జమ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు జమ కాని రైతులు సమీప సచివాలయా లలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ అద్దంకి నియోజక వర్గంలో మంత్రి చొరవతో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. పాఠశాలలో విద్యార్థుల కు సైకిల్ పంపిణీ చేయడం వల్ల డ్రాప్ ఔట్స్ శాతం తగ్గుతుందని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులు సైకిల్ తీసుకొని ఉత్సాహంగా పాఠశాలలకు వెళ్లాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం200 రకాల సేవలు వాట్సయాప్ పొందడానికి ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన చెప్పారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు పునరావాస సౌకర్యాలు కల్పించ డానికి చర్యలు తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను ఆయన ఆదేశించారు.

ఈ సందర్భంగా కొరిశపాడు గ్రామంలో 1.66 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో2.30 కోట్ల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను సిమెంట్ కాలువలను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా 15 మందివిభిన్న ప్రతిభా వంతులకు ఒక లక్ష యాభై వేల రూపాయలు విలువైన మోటార్ సైకిళ్లను విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, తహసిల్దార్ సుబ్బారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పున్నయ్య పంచాయతి రాజ్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించడానికే పి 4 విధానం




**బాపట్ల - నవభూమి:** సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించడానికే పి 4 విధానాన్ని ప్రవేశపెట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. పి 4 అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో అమరావతి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. నిరుపేదల కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో పేదరికాన్ని పూర్తిగా శూన్యం చేయడం లక్ష్యంగా ప్రణాళికతో ముందుకు వెళు న్నామన్నారు. ప్రభుత్వ విధానాలన్నీ పేదరిక నిర్మూలన కోసమేనన్నారు. బంగారు కుటుంబాలను ఐదు కేటగిరీలుగా విభజించి దశలవారీగా ప్రక్రియ చేపడతామన్నారు. బంగారు కుటుంబాలకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇందు కొరకు సెప్టెంబర్ 1వ తేదీన నైపుణ్యం అనే పోర్టల్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగులైన వారికి ఎలాంటి శిక్షణ కావాలో స్వయంగా నైపుణ్య శిక్షణలను ఎంపిక చేసుకోవచ్చున్నారు. తద్వారా ఉద్యోగ మేళ నిర్వహిస్తామన్నారు. ఏ ఉద్యోగానికి ఎలాంటి అవసరమో గుర్తించి శిక్షణ ఇస్తామన్నారు. పెట్టుబడులు తెస్తున్నాం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అమరావతి, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి, అనంతపురం ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో వ్యవహరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విషయాలపై విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. సకాలంలో సహాయం అందించడంలో మార్గదర్శిలకు సూచనలు ఇవ్వాలన్నారు ఎవరిని బలవంతం చేయరాదని ఆదేశించారు. సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా నుంచి హాజరైన ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, సిపిఓ షాలేమ్ రాజు, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, ఆర్ డి ఓ గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.



# లక్కీడ్రా విజేతలకు బహుమతులు అందజేత




**బాపట్ల - నవభూమి :** కర్లపాలెంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో జరిగిన లక్కీ డ్రా లో విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామానికి చెందిన సంజయ్ కుమార్ కు రిఫ్రిజిరేటర్, రెండవ బహుమతి పిట్టలవానిపాలెం మండలం కు చెందిన సీతారామయ్యకు స్మార్ట్ ఫోన్, మూడో బహుమతి కర్లపాలెం కి చెందిన రాంబాబుకు టేబుల్ ఫ్యాన్, నాలుగో బహుమతి భవేష్ నగర్ కు చెందిన గణేష్ రెడ్డికి బ్లూటూత్ ఇయర్ నెక్ బ్యాండ్ అందజేశారు. దశాబ్ద కాలంగా వాహనదారుల సేవలో కర్లపాలెం ఇంజన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని ముున్ముందు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు నిర్వాహకులు రవి తెలిపారు. బంకులో పెట్రోల్ డీజిల్ తో పాటు సిఎన్జి కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

# క్వారీ ప్రమాదంపై సమగ్ర విచారణకు సీపీఐ డిమాండ్

### కార్మిక చట్టాల ఉల్లంఘన ప్రస్ఫుటం

### ప్రమాదంపై సమగ్ర విచారణకు డిమాండ్






**బాపట్ల - నవభూమి:** బాపట్ల జిల్లా బల్లికురవ మండలం కొణిదెన రెవెన్యూ గ్రామ సర్వే నెంబరు 103/పీ నందు నిర్వహిస్తున్న సత్య కృష్ణ గ్రానైట్ క్వారీలో ఈనెల 3న ఆదివారం జరిగిన ప్రమాదంలో ఆరుగురు వలస కూలీలు మృతి చెందడం బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం బల్లికురవ, అద్దంకి సీపీఐ, ఏఐటీయూసీ నాయకులతో కలిసి ఆయన ప్రమాదం చోటుచేసుకున్న క్వారీని సందర్శించారు. ఈసందర్భంగా విల్సన్ మీడియాతో మాట్లాడుతూ.. క్వారీలో 16 మంది కార్మికులు పనిలో ఉన్నట్లు తెలిసింది. ప్రమాద సమయంలో ఆరుగురు మాత్రమే మృతి చెందారు అనేది బహిర్గతం చేయడం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. గాయపడిన ఓ ఐదుగురు కూలీలను నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారని తెలియడంతో మా బృందంతో కలిసి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించడం జరిగిందన్నారు. అలాగే ప్రమాదం ఎలా సంభవించిందో వారిని అడిగి తెలుసుకున్నామని చెప్పారు. కార్మిక చట్టాల ఉల్లంఘనపై ఆగ్రహం కార్మికుల మృతి ఘటనపై జల్లి విల్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన సత్యకృష్ణ క్వారీ యాజమాన్యం అనుమతులకు మించి తవ్వకాలు జరపడం, భద్రతా చర్యలు చేపట్టకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సెలవు రోజుల్లో కూడా పనులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**బాపట్ల - నవభూమి :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి పిలుపు మేరకు డిమాండ్స్ డేలో భాగంగా బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్‌కి జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పాతఅక్రిడిటేషన్ కార్డులను పొడిగించకుండా కొత్తకార్డులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టు యూనియన్‌లకు ప్రాతినిధ్యం కల్పించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్‌స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రమాధ భీమా పథకం తక్షణమే అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయాలని, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయుల పించన్లను మనరాష్ట్రంలో ప్రారంభించాలని, యాంటీ అటాక్ కమిటీలు పునరుద్ధరించాలని, రైల్వేపాస్‌లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు సభ్యులు ఘట్టమనేని సురేష్ కుమార్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు కాగిత ప్రశాంత్ రాజు, గణేష్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మేధ శ్రీనివాసరావు బాపట్ల జిల్లా నాయకులు చెన్నకేశవరెడ్డి కాగిత స్టాలిన్, బక్కా దీపక్, శరత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# సీయం సహాయ నిధి చెక్కుల పంపిణీ




**బాపట్ల - నవభూమి :** సీయం సహాయ నిధి రూ.13,52,443 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మంగళవారం పంపిణీ చేశారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెం మండలంలో అర్హులైన 22 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ,ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు,నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందన్నారు.వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

## వాలీబాల్ పోటీలలో బాపట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**బాపట్ల - నవభూమి :** జూలై ఆరవ తేదీన తెలంగాణ రాష్ట్రం హనుమకొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొందిన బాపట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు జులై నెలలో 26 27 తేదీలలో గోవాలో జరిగిన 15వ జాతీయ యువజన వాలీబాల్ క్రీడా పోటీలలో కూడా జాతీయస్థాయిలో ప్రథమ స్థానం పొందడం ఎంతో గర్వకారణం అని ఇది పాఠశాలకు కూడా గొప్ప కీర్తిని కలిగించే విషయమని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలేని శ్రీనివాసరావు తెలిపారు. పబ్లిక్ స్కూల్ లో పదవ తరగతికి చదువుతున్న దిలీప్ కె .మోహన్ఏ,.వైభవ్, కే.కార్తీక్, షేక్ రెహాన్, సంతోష్, ఏం. సాత్విక్ అనే విద్యార్థులు ఈ ఘనత సాధించడం జరిగిందని ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల చుట్టుపక్క ప్రాంతాలలో విద్యార్థులు ఆల్రౌండర్ డెవలప్మెంట్ సాధించే ఉద్దేశంతో పబ్లిక్ స్కూల్ స్థాపించడం జరిగిందని విద్యార్థులకు ఏ రంగాల్లో అభివృద్ధి ఉంటుందో ఆ రంగంలో విద్యతోపాటు గొప్ప కృషి చేయాలని శ్రీనివాస్ తెలియజేశారు. ఈ విద్యార్థులు ఆగస్టు నెలలో జరగబోవు వాలీబాల్ అంతర్జాతీయ పోటీలకు శ్రీలంక వెళుతున్నారని తెలియజేయడానికి ఎంతో ఆనందిస్తున్నామని శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల ఆర్ట్స్ కాలేజీకి చెందిన పిడిఎం రామారావు నేతృత్వంలో విద్యార్థులు విజయం సాధించడం జరిగిందని ఈ సందర్భంగా పబ్లిక్ స్కూల్ లో మంగళవారం జరిగిన సన్మాన కార్యక్రమం లో సొసైటీ సెక్రటరీ మానవ నాగేశ్వరావు వైస్ ప్రెసిడెంట్ కె.వెంకటరావు, పి.చంద్రశేఖర రావు, డాన్స్ సెక్రటరీ వెంకయ్య ట్రెజరర్ కోటా వీరబ్రహ్మయ్య విద్యార్థులను అభినందించారు. కోచ్గా ఈ ఘనత మూడుసార్లు సాధించిన పిడిఎఫ్ రామారావు ని విద్యార్థులు, మేనేజ్మెంట్ వారు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పబ్లిక్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పి. సుబ్బరామయ్య సూపర్డెంట్ ఇన్ శ్రీధర్ పి.ఈ.టిలు అన్వర్ పాషా రాజేష్ లు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



**అనంతపురం ,ఆగస్టు 5 నవభూమి :**జిల్లాలో గ్రామ , వార్డు సచివాలయాల అంశాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీ సెక్టార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్, తదితర అంశాలపై డిపిఓ, డి ఎల్ డి ఓ లు, మరియు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఈవో ఆర్డీలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లాలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ,వార్డుసచివాలయలకుసంబంధించినఅంశాలలో ఎలాంటి అలసత్వంప్రదర్శించకుండాపారదర్శకంగాప్రాధాన్యత కల్పించి పెండింగ్ లేకుండా వాటిని వెంటనేపూర్తిచేయాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సిటిజన్ ఫీడ్ బ్యాక్ ను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఆయా సచివాలయాల్లో దీనికి సంబంధించిన క్యూఆర్ కోడ్ పెట్టాలని ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిరోజు ఈఅంశాలపై పురోగతిని సాధించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో సరిగా విధులు నిర్వర్తించని వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరికను జారీ చేశారు. అలాగే నెగటివ్ ఫీడ్ బ్యాక్ ఉన్న మండలాలను గుర్తించి ఆయా ఎంపీడీవోలకు డిప్యూటీఎంపీడీవోలకుమెమోలుజారీచేయాలని ఆదేశించారు ఇలాంటి ఫీడ్బ్యాక్ ఉన్న మండలాల పై సంబంధిత శాఖ అధికారులుప్రత్యేకశ్రద్ధతీసుకొనిలక్ష్యసాధనకుకృషిచేయాలనిసూచించారు. ముఖ్యంగా తల్లికి వందనం, ఈకేవైసీ సంబంధించి మదర్ , చైల్డ్ ఈ కేవైసీ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, తల్లికి వందనం గ్రీవెన్స్ పెండింగ్ లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఏపీ సేవా సర్వీసెస్ డాష్ బోర్డు మనమిత్ర క్యాంపెయిన్ లో పెండింగ్ పనులను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిటిజన్ ఈ కేవైసీ ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా పెండింగ్ ను కూడా వేగంగా చేపట్టాలని, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ కచ్చితంగా 100% నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హౌసింగ్ ద్వారా గృహప్రవేశాల ప్రక్రియతో పాటు స్వమిత్ర గ్రామసభల నిర్వహణ తదితర వాటి అమలులో పెండింగ్ ఉన్న మండలాల్లో పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లనుఅన్నిచోట్లపనిచేస్తున్నాయా లేదా గుర్తించేవిధంగాఅని క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని షెడ్లు లేని గ్రామాల్లో వాటిని ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టిని సారించాలని తెలిపారు. ప్రభుత్వం అయ్యే ఆర్ ఎస్ కాల్స్ ద్వారా సేవలు గురించి ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరించే అంశంలో నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటి చెత్తసేకరణలోపలుమండలాల్లో చాలా వరకు ఎక్కువగా నెగటివ్ రావడం జరిగిందని భవిష్యత్తులో అలాంటివి జరగకుండాచర్యలుతీసుకోవాలని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమస్య సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహర్ జడ్పీ సీఈఓ శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్, జి ఎస్ డబ్ల్యూ జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



### భక్తులకు అసౌకర్యాలు కలగకుండా

## అన్ని ఏర్పాట్లు చేయాలి:జెసి టి నిశాంతి



**అమలాపురం ఆగస్టు 5:(నవభూమి ప్రతినిధి):** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి గ్రామంలో వేంచేసియున్న వరసిద్ధి వినాయక స్వామి ఈనెల 27వ తేదీ బుధవారం నుండి వినాయక చతుర్థి నవరాత్రి వేడుకలు ఘనం గా నిర్వహిం చడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ% తి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులను ఆదేశిం చారు.. మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జిల్లా ఉత్సవాల నిర్వహణ కమి టీ సమావేశం జాయిం ట్ కలెక్టర్ అధ్యక్షతన దేవా దాయ ధర్మాదాయ శాఖ రెవెన్యూ మండల అధికా రులతో సమావేశం నిర్వ హించి వినాయక చతుర్థి నవరాత్రి వేడుకల నిర్వ హణ ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌ కర్యం కలుగకుండా దర్శన క్యూలైన్లు పార్కింగ్ అన్న దాన ఏర్పాట్లు, భక్తుల తా కిడికి అనుగుణంగా వసతు లు కల్పించాలని పర్యావరణానికి, వాతావరణానికి విఘాతం కలుగకుండా సహజ రంగు లు తో దేవాలయాన్ని అలం కరించాలని విగ్రహాలు మట్టితో తయారు చేసేలా చర్యలు చేపడుతూ అన్ని రకాల అనుమతులు (సింగల్ విండో) లో అం దించాలని ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా కార్లు ముందుగానే నిలుపుదల చేస్తూ ద్విచక్ర వాహనాల పార్కింగ్ పక్కగా నిర్వ హించా లని గుడి వద్ద స్థల%శీ% ఉన్నందున క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు సులభతరంగా దర్శన కల్పిం చాలన్నారు. చవితి ఉత్స వాల పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని. ఊరేగిం పులు వినాయక నిమజ్జనం సమయాలలో బాణాసంచా కాల్పులపై జాగ్రత్తలు పాటిం చడంతోపాటుగా నియంత్ర ణ ఉండాలన్నారు. వినాయ క నిమజ్జన ఊరేగింపు మా ర్గంలో విద్యుత్ తీగలు తగలకుండా అధికారులు చర్యలు చేపట్టా లని ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సు లను నడపాలన్నారు ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 4 వరకు నవరాత్రి ఉత్స వాలను ఘనంగా నిర్వ హించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మట్టి విగ్రహాలనే ప్రోత్సహించాలని కమిటీకి సూచించారు. ఉత్సవాలను ఒక ప్రణాళిక బద్ధంగా అధి కారుల సమన్వయంతో విజయవంతం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ మాధవి, ఆర్డీవో లు డి అఖిల. పి శ్రీకర్ .దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు వి సత్యనారాయణ .భవాని. తాసిల్దార్ చిన బాబు .తదితరులు పాల్గొన్నారు.



## పలు వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్





**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డులో మంగళవారం ఉదయం నుండి కమిషనర్ .జి. రఘునాథ రెడ్డి పర్యటించారు. ఎస్. ఎన్.పి. అగ్రహారం జి.బి.సి రోడ్డు లో రోడ్ల మార్జిన్ ల వద్ద అధికంగా మట్టి నిల్వలు ఉండడం వలన రాకపోకలకు వాహనదారులకు ఇబ్బందులు గురి అవుతున్న మీదట ట్రాక్టర్ డోజర్ ద్వారా మట్టి తొలగింపును దగ్గరుండి పర్యవేక్షించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లను పిలిపించి వార్డుల లో రోజువారి నిర్వహించు పారిశుధ్యం విషయమై చర్చించారు. ప్రధాన కూడళ్ళ వద్ద రోడ్ల లో ఎక్కడ కూడా చెత్త నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. ప్రధాన డ్రైనేజీలు, వార్డు లో గల అంతర్గత డ్రైనేజీలు , పూడిక పనులు ఎప్పటికప్పుడు చేయాలని ఆదేశించారు. పట్టణ పారిశుధ్యం విషయంలో పారిశుధ్య విభాగ సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. విధుల లో అలసత్వం వహిస్తే చర్యలకు వెనుకాడేది లేదని హెచ్చరించారు జమ్ములపాలెం రోడ్డులోని మునిసిపల్ డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఆయన బయో మైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం 11 వ వార్డు వెంకటాద్రి నగర్ ప్రజలు మునిసిపల్ పైపులైను లేనందున త్రాగునీటికి ఇబ్బందులు కలుగుతున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే స్పందించిన ఆయన వెంకటాద్రి నగర్ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ ప్రజలను అడిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ ప్రాంతము లో ఎంతమంది నివసిస్తున్నారు ఇతర వివరములను ఇంజనీరింగ్ సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. అవసరమైన అంచనాలను తయారుచేసి త్వరలోనే ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.అప్పటివరకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన అక్కడికి వచ్చిన ప్రజలను అడిగి ఆహార పదార్థాల నాణ్యతను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శుభ్రమైన తాగునీరును వచ్చిన వారికి అందుబాటులో ఉంచాలని క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వారి వెంట పారిశుధ్య విభాగం సిబ్బంది,ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## మట్టి అనుమతులు వ్యవసాయ భూములకా..అనధికార లేఅవుట్లకా



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు5:** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలోని టిట్కో గృహాల సమీపంలో జాతీయ రహదారి వెంబడి కొత్తగా వెలుస్తున్న అనధికార లేఅవుట్లు కు గ్రావెల్ తోలకం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ వాగు పోరంబోకు మేత పోరంబోకు భూములుగా పిలుస్తున్న భూమిలో రియల్టర్లు బాగా వేశారని స్థానికులు తెలుపుతున్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీగా మారిన అనంతరం నెల్లూరు పాలెం హైవే సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు పోరంబోకు భూములు కు రెక్కలు వచ్చాయి . దాంతో కొందరు రియల్టర్లు ఆ భూములను కొనుగోలు చేసి వెంచర్లు వేస్తున్నారని ప్రజలు రోడ్డు కంటే పది అడుగుల లోతులో ఉన్న ఆ భూములకు వేలాది ట్రిప్పుల గ్రావెల్ గ్రావెల్ తోలకంలో నిబంధనలు పాటించడం లేదని పలువురు బహిరంగం గానే ఆరోపిస్తున్నారు.ముస్తాపురం చెరువు నుండి తీసిన మట్టిని వ్యవసాయ భూముల కోసం ఉపయోగించేందుకు ఇరిగేషన్ శాఖ అనుమతి తీసుకున్నట్లు సమాచారం. అయితే, ఈ మట్టిని వ్యవసాయేతర రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఉపయోగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.స్థానిక సమాచారం ప్రకారం, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ యంత్రాంగాన్ని మేనేజ్ చేసి, ఈ మట్టిని వాణిజ్య ప్రయోజనాల కోసం తరలిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ వ్యవసాయ భూముల కోసం మట్టి తీసుకునేందుకు అనుమతి ఇచ్చినప్పటికీ, ఈ మట్టి రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు దారి మళ్లినట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల మౌనం, రియల్టర్ల పెత్తనం ఈ అనధికార మట్టి తవ్వకాల వెనుక రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ యంత్రాంగానికి ఆశ చూపి అక్రమాలకు తెరలేపారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికుల్లో అసంతృప్తి నెలకొంది. ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖలు ఈ విషయంపై స్పష్టమైన విచారణ జరపాలని, అనుమతుల ఉల్లంఘనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అర్ధరాత్రివరకూ మట్టి రవాణా రియల్టర్లు మట్టి తరలింపు ప్రక్రియ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కారనీ, సాయంత్రం 6 గంటల వరకే మట్టిని తరలించేందుకు ఉన్న అధికారిక అనుమతులు ఉల్లంఘిస్తూ, అర్ధరాత్రి వరకు టిప్పర్ల రాకపోకలు ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అర్ధరాత్రి సమయాల్లో కూడా ముస్తాపురం చెరువులో మట్టి తవ్వకాలు, ట్రాన్స్పోర్ట్ కార్యకలాపాలు నిర్విరామంగా సాగుతున్నాయి. ప్రజలు విశ్రాంతి తీసుకుంటున్న వేళ రహదారి మార్గాల్లో మట్టి రవాణా వాహనాలు ప్రమాదకరంగా సంచరిస్తూ ఉన్నాయి. సాధారణ ప్రయాణికులు, వాహనదారులు ప్రమాద భయంతో రాత్రి ప్రయాణించేందుకు భయపడుతున్నారు. అందువల్ల జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు.

## జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించండి



**అనంతపురం ఆగస్టు 05 నవభూమి బ్యూరో :**జర్నలిస్టుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీయూ డబ్ల్యూజే జిల్లా కమిటీ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం సందర్భంగా అనంతపురంలో ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయణ శర్మ కి ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, ఐజేయు సభ్యులు జి.ప్రభాకర్ నాయుడు, గౌరవాధ్యక్షులు భోగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే.పి. కుమార్, పూల చలపతి, బాల రంగారెడ్డి,నాయకులు అక్కులప్ప, చౌడప్ప, బాలమురళీధర్ డేవిడ్, జంబుల రమేష్ రెడ్డి, ఆనంద వర్ధన్, శేషాద్రి శేఖర్, హన్స్ ఇండియా శ్రీనివాసులు, డెక్కన్ క్రానికల్ రమేష్ కాంత్, మల్లేష్, సభ్యులు కలసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్లు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం జాప్యం చేస్తోంది. అక్రిడేషన్లు జర్నలిస్టులకు లేకపోవడంతో పలు సదుపాయాలు జర్నలిస్టులు కోల్పోతున్నారు. 2019 నాటికి రాష్ట్రంలో 23,000 మంది జర్నలిస్టులకు అక్రిడిటే షన్లు ఉండగా 2019, 2024 మధ్య అడ్డగోలు నిబంధనలతో అక్రిడేషన్లు 9000 మంది జర్నలిస్టులకు మాత్రమే ఇచ్చారు. ఎన్నికల ముందు కూటమి నేతలు జర్నలిస్టులకు ఎన్నో హామీలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాది పూర్తి అయిందని గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం చేయకుండా కొత్త జీవోను విడుదల చేసి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రాష్ట్రస్థాయి, జిల్లా సాయి కమిటీలలో అక్రిడి టే షన్ జర్నలిస్టుల యూనియన్ వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు గృహాలు కట్టించాలి. వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాదబీమా తక్షణం పునరుద్ధరించాలి . విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో పెన్షన్ పథకాన్ని ఇస్తున్నారని ఆంధ్రప్రదేశ్లో కూడా రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్ పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, ఏపీయూ డబ్ల్యూజే సంఘం నాయకులు ఇంచార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు వినతి పత్రాన్ని అందజేశారు.

## అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే అమిలినేని జన్మదిన వేడుకలు

**అనంతపురం ఆగస్టు 05 నవభూమి బ్యూరో :**కళ్యాణదుర్గం ప్రజలకు అండగా నిలిచే శ్రీమంతుడు, కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళుతున్న నాయకుడు, ఆపన్నుల పాలిట వరాలిచ్చే దార్శనీకుడు, జనం మెచ్చిన నాయకుడు, అందరివాడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి పుట్టినరోజు రోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. ముందుగా సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అమిలినేని అక్కడే నాయకులు ఏర్పాటు చేసిన 101 కొబ్బరికాయలు కొట్టారు.. యూనియన్ బ్యాంక్ వద్ద కళ్యాణదుర్గం నాయిబ్రాహ్మణులు ఎమ్మెల్యే ని సన్మానించి కేక్ కట్ చేయించారు..తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే ని ఘజమాలతో ఘనంగా సన్మానించారు..టీ సర్కిల్లో ముస్లిం మైనారిటీ సోదరులు ఎమ్మెల్యే గారిని ఘజమాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు..గాంధీ కూడలిలో మహాత్మా గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే . వర్తక వ్యాపారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు.. అక్కడే స్వర్ణకారుల సంఘం ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయగా స్వర్ణ కారులు ఘనంగా సన్మానించారు..వాల్మీకి కూడలిలో వాల్మీకి సోదరుల ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు, ఎమ్మెల్యే ని వాల్మీకి సోదరులు ఘజమాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రజావేదిక వద్ద పెద్ద సంఖ్యలో వచ్చిన క్రీడా కారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు.. పాఠశాల విద్యార్థులకు ఎస్సార్సీ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు..శ్రీ కృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు ఎమ్మెల్యే కి అందజేశారు.



## క్తియాప్,శక్తి వాట్సయాప్ నెంబర్ల గురించి అవగహన కల్పించిన చీరాల శక్తి టీమ్ ఎస్ఐ హరిబాబు

**బాపట్ల - నవభూమి :** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లాలోని శక్తి బృందాలు మంగళవారం పాఠశాల/కళాశాల విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల 2 టౌన్ ఇన్స్పెక్టర్, చీరాల సబ్ డివిజన్ శక్తీ బృందం కలిసి స్థానికంగా ఉన్న మోడ్రన్ హై స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి బృందం సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ప్రదర్శించారు. శక్తి యాప్ వినియోగం, ఉపయోగాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఇవ్ టీజింగ్, డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలు తదితర విషయాల గురించి విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చీరాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలు, అవి వ్యక్తిగత జీవితాన్ని ఏవిధంగా ప్రభావితం చేస్తాయో వివరించారు. సమాజానికి ఎలా ప్రమాదకరంగా మారతాయో తెలిపారు. డ్రగ్ వ్యసనం నుండి ఎలా దూరంగా ఉండాలో విద్యార్థులకు వివరించారు. మంచి స్పర్శ %-% చెడు స్పర్శ గురించి, విద్యార్థులకు వ్యక్తిగత హద్దుల గురించి, నుచిత ప్రవర్తనను ఎలా గుర్తించాలో తెలిపారు. అవసరమైన సమయంలో ఎవరిచేత సహాయం పొందాలో కూడా వివరించారు. ఏదైన అనుకోని ఆపద ఎదురైనప్పుడు స్వతహాగా రక్షణ పొందేందుకు సెల్ఫ్ టెక్నిక్స్ ప్రదర్శించారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, రోడ్లపై యువతులపై జరిగే వ్యాఖ్యలు, చేష్టలు, అనుచిత ప్రవర్తనలను సహించవద్దని, అలాంటివి ఎదురైతే వెంటనే శక్తి బృందం లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 100/112 లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్ఐ మాట్లాడుతూ, మహిళల భద్రతకు శక్తి యాప్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లో శక్తి యాప్ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్లోని బటన్ను నొక్కిన వెంటనే సంబంధిత పోలీసులు స్పందించి సహాయం అందిస్తారని తెలిపారు. అలాగే, శక్తి వాట్సాప్ నంబర్ 7993485111 ద్వారా 24 గంటల పాటు మహిళలు, బాలికలు తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయవచ్చని వివరించారు. అంతేగాక, ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, మహిళలు/పిల్లలపై వేధింపులు, లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిసిన వెంటనే 100, 112 వంటి అత్యవసర నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం సభ్యులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన భీం భరత్



**చేవెళ్ల, ఆగస్టు 05, నవభూమి :**సీఎం సహాయ నిధి నిరుపేదలకు అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీంభరత్ అన్నారు. మంగళవారం అజీజ్ నగర్ లోని స్వగృహంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయ నిధి ద్వారా వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు కొండంతభరోసా కల్పిస్తుందని అన్నారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం 3,48,500 రూపాయల విలువైన సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి , నవాబ్ పేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ , చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ , కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య , మాజీ ఎంపీటీసీ కేబుల్ రాజు , చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి , చేవెళ్ళ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది లేనిచోటుకు బయో మైనింగ్ వ్యర్థాలను తరలించండి: నగర మేయర్ మహమ్మద్ వసీం





**అనంతపురం ఆగస్టు 05 నవభూమి :**నగర ప్రజలకు ఇబ్బంది లేనిచోటుకు బయో మైనింగ్ వ్యర్థాలను తరలించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయోమైనింగ్ లో వెలువడుతున్న వ్యర్థాలను నగరంలోని ఎస్ఎస్ ట్యాంక్ లోకి తరలిస్తుండతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు.దీంతో మేయర్ మహమ్మద్ వసీం అధికారులు, సంభందిత కాంట్రాక్టర్, నాయకులు,స్థానికులతో కలసి ఎస్ఎస్ ట్యాంక్ ను మంగళవారం పరిశీలించగా అక్కడికి తరలిస్తున్న విషయం మాకు తెలియదని అధికారులు మేయర్ కు చెప్పడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగర ప్రజలకు ఇబ్బందిగా మారిన డంప్ యార్డ్ లో బయోమైనింగ్ చేపట్టడం స్వాగతిస్తామన్నారు.అయితే గతంలో నగరానికి మంచినీరు అందించిన ఎస్ఎస్ స్టోరేజ్ ట్యాంక్ లో బయోమైనింగ్ వ్యర్థాలను వేయడం వల్ల ఆ ప్రాంతం కలుషితమవడం,దుర్గంధం వ్యాపించి చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉంటుందన్నారు.అంతేకాకుండా ఎస్ఎస్ స్టోరేజ్ ట్యాంక్ ను వినియోగంలోకి తెచ్చి పాతురు ప్రాంతానికి మంచినీటి సరఫరా చేయాలని ఇప్పటికే నగరపాలక ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించడంతోపాటు ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. పీఏబీఆర్ నీటిని కెనాల్ ద్వారా ఎస్ ఎస్ ట్యాంకులో ఏర్పాటు చేయబోతున్న సంపు లోకి విడుదల చేసిన అనంతరం నీటిని శుద్ధి చేసి నగరంలోని పలు ప్రాంతాలకు తాగునీరు అందించాలని నిర్ణయించారన్నారు. బయోమైనింగ్ వ్యర్థాల వల్ల భూగర్భజలాలు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున గతంలో ఏ విధంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా బయోమైనింగ్ వ్యర్థాలను తరలించారో అదే రీతిలో చేయాలని కాంట్రాక్టర్ కు సూచించామన్నారు.అయితే అధికారులు కూడా ఇక్కడికి బయోమైనింగ్ వ్యర్థాలనుతరలిస్తున్న విషయం మాకు తెలియదనడం ఆశ్చర్యంగా ఉందని,అధికారులు ఫీల్డ్ లో పర్యటిస్తే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావని సూచించారు.మేయర్ వెంట ఎస్ఈ రాజశేఖర్, డిఈ సత్య నారాయణ వైసీపీ నాయకులు గంగాధర్,లక్ష్మన్న,దాదా, ఖాలందర్,కాకర్ల శీనా,మషూద్ లతోపాటు స్థానికులు రఫీ,సిరాజుద్దీన్ ,రాజశేఖర్ ప్రకాష్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఆనంద్ ,చందూ ,బాషా మార్కెట్, బాలాచారి,ముత్యాలు రెడ్డి, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల చలో వరంగల్ కార్యక్రమం విజయవంతం చేయాలి



**మహాముత్తారం ఆగస్టు05 నవభూమి:** తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆగస్టు 11న చలో వరంగల్ ఉద్యమకారుల ఆత్మగౌరవ పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి లింగమల్ల సడవలి రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం వేయి స్తంభాల గుడి దగ్గర నుండి ప్రారంభమై అంబేద్కర్ విగ్రహం ఏకశిలా పార్క్ హన్మకొండ వరకు కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఉద్యమకారుడు, ఉద్యమకారుని పాల్గొని విజయవంతం చేయాలని సడవలి రావు కోరారు.

## ఈదుపల్లి గ్రామంలో జ్వరాలపై
# క్షేత్రస్థాయిలో పరిశీలించాలి





**బాపట్ల – నవభూమి:** నగరం మండలం, ఈదుపల్లి గ్రామంలో జ్వరాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈదుపల్లి గ్రామంలో డెంగ్యూ జ్వరంతో ఒక మహిళ మృతి నమోదైనందున జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మంగళవారం ఈదుపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈదుపల్లి గ్రామంలో జ్వరాలు, విష జ్వరాలు ఉన్నాయని తెలియగానే జిల్లా వైద్యాధికారి, సిబ్బంది వెంటనే స్పందించి ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఈదుపల్లి గ్రామంలో 450 కుటుంబాలు ఉన్నాయని, 1700 మంది నివసిస్తున్నారని ఆయన తెలిపారు. గ్రామంలో ఆయన ప్రతి ఇంటిని పరిశీలించారు. ఈ ప్రాంతం సముద్ర తీర ప్రాంతం కావడం వలన నీరు ఇంకిపోయి ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండని పరిస్థితని ఆయన తెలిపారు. డెంగ్యూ జ్వరంతో తుమ్మల సుబ్బారావు చనిపోయినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని ఆయన తెలిపారు. తుమ్మల సుబ్బారావు క్రానికల్ డయాబెటిస్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మరణించినట్లు ఆయన తెలిపారు. తుమ్మ సుబ్బారావు భార్య మహాలక్ష్మి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ఆర్.ఎం.పి వద్ద చికిత్స పొందిందని ఆయన తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్ వద్ద వైద్యం పొందుట వలన ఆమె ఆరోగ్యం దెబ్బతిన్నదని ఆయన తెలిపారు. సంబంధిత ఆర్ఎంపీ డాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. 450 కుటుంబాలను జల్లిడ పట్టి వీవర్స్ సర్వే నిర్వహించగా ఎవరికి డెంగ్యూ లక్షణాలు లేవని ఆయన తెలిపారు. ఈదుపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను 30 రోజుల్లో పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ దిశగ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీకి ఆయన మంచినీటి సమస్య పరిష్కారంపై పలు సూచనలు చేశారు. గ్రామంలో ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉన్నచోట దోమలు వృద్ధి చెందకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వైద్యాధికారులు ఇంటింటికి వెళ్లి డెంగ్యూ సంబంధిత వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. పీహెచ్సీ, సిహెచ్సి పరిధిలోని ఆర్ఎంపీ డాక్టర్ లను పిలిపించి వారు చేయవలసిన వైద్యం, చేయకూడని వైద్యం పై అవగాహన కల్పించాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు. ఆర్ఎంపీ డాక్టర్లు ఇన్ పేషెంట్లుగా వైద్యం అందించకూడదని ఆయన అన్నారు. జిల్లా స్థాయిలో,మండల స్థాయిలో ఆర్ఎంపీలు వైద్యం అందించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఆర్ఎంపీలు పెద్ద కేసులను తప్పు ద్రోవ పట్టించే విధంగా ఉంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎవరికైనా వైద్యం వలన ఇబ్బంది కలిగితే జిల్లా కలెక్టర్ వారికి ఏ సమయంలోనైనా ఫోన్ చేసి వివరాలు తెలపవచ్చని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఈదుపల్లి గ్రామస్తులకు తెలిపారు. మహాలక్ష్మికి జ్వరం వచ్చిన సంగతి ఉన్నతాధికారులకు తెలుపకపోవడంలో సంబంధిత ఏఎన్ఎం, నర్స్, ఆశ వర్కర్ పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా వైద్యాధికారికి సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్యనికి సంబంధించి సిబ్బందిని రోజువారి వేతనం కింద నియమించాలని జిల్లా కలెక్టర్ రేపల్లె ఆర్డిఓ కి సూచనలు జారీ చేశారు. గ్రామంలో ఎప్పటికప్పుడు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ జ్వరాలు పూర్తిగా తగ్గేవరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, జడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి
# చర్యలు తీసుకుంటా



**బాపట్ల నవభూమి :**అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించ డానికి చర్యలు తీసుకుంటామని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మంగళవారం బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో విలేకరులతో సమావేశాని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పథకం క్రింద కుటుంబం లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ రూ.13 వేల రూపాయల వంతున తల్లుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ కార్యక్రమం క్రింద నిధులు జమ చేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు జమ కాని రైతులు సమీప సచివాలయా లలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు.సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించడానికే పి 4 విధానాన్ని ప్రవేశపెట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. నిరుపేదల కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో పేదరికాన్ని పూర్తిగా శూన్యం చేయడం లక్ష్యంగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రభుత్వ విధానాలన్నీ పేదరిక నిర్మూలన కోసమేనన్నారు. బంగారు కుటుంబాలను ఐదు కేటగిరీలుగా విభజించి దశలవారీగా ప్రక్రియ చేపడతామన్నారు. బంగారు కుటుంబాలకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.వ్యవసాయ రంగ అభివృద్దే కూటమి లక్ష్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రారంభించారన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట పెట్టుబడి సాయంగా రాష్ట్ర ప్రభుత్వ పథకం అన్నదాత సుఖీభవ,కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం కిసాన్ ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండగగా మార్చే దిశగా, ప్రతి రైతన్నను రారాజుగా మార్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ముందడుగు వేస్తోందన్నారు.నేడు రాష్ట్రంలో మొదటి విడతగా 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు జమ చేశారని (ప్రతి రైతుకు రూ.2,000 పీఎం కిసాన్ కింద, రూ.5,000 అన్నదాత కింద) జమ అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మందపాటి ఆంధ్రయ, పల్లం సరోజిని, నాయకులు పాల్గొన్నారు.

# పలు రకాల డిమాండ్లపై ఉపాధ్యాయ సంఘాల ధర్నా

## ధర్నాకు మద్దతు తెలిపిన కాటారం మండల టిపిటిఎఫ్,డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు




**కాటారం,ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం రోజున ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం,పలు రకాల డిమాండ్ ల పై ధర్నా నిర్వహించారు.జీవో 25 ను సవరించి 40 మంది విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలలో తరగతి కి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని,పీఆర్సీ నీ వెంటనే ప్రకటించి అమలు చేయాలని,పాఠశాలకు రావాల్సిన శానిటేషన్ గ్రాంటును వెంటనే విడుదల చేయాలని,ఈ కుబేర్లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని,సీపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని,పెండింగ్ లో ఉన్న 5 డీఏ లను వెంటనే విడుదల చేయాలని, కేజీబీవి,యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలనే డిమాండ్ ల పై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం లో మంగళవారం నిర్వహించిన ధర్నాలో కాటారం మండల టిపిటిఎఫ్ అధ్యక్షుడు బొల్లం సతీష్, డీటిఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు అంజయ్య,రాజు నాయక్ లు పాల్గొని మద్దతు పలికారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మాదారం విద్యార్థుల ఎంపిక



**మహాముత్తారం ఆగస్టు05 నవభూమి:** మహాముత్తారం మండలంలోని మాదారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు వి.అనిల్, టి.రంజిత్ ఈనెల 7వ తేదీన జనగాం జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు 10సం" ల విభాగంలో 60 మీటర్లు మరియు స్టాండింగ్ బోర్డు జంప్ లోఎంపికయ్యారు. గత నెల 29న జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప మరియు పిడి జితేందర్ నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం దివ్యశ్రీ, అంజయ్య, రమేష్, పూర్ణ, చంద్రశేఖర్, శ్రీశైలం, హెచ్ రాజు, విశ్వనాథం, ఎ.రాజు, ఏఎన్ఎం రాధిక, కంప్యూటర్ ఆపరేటర్ మమత ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# 924 జీవోని రద్దు చేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి

**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లిలో ఆశా వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ ఉమా అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కే యాకుబ్ మాట్లాడుతూ 924 జీవోని రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని యాకూబ్ డిమాండ్ చేశారు ప్రభుత్వం అధికారులకు వచ్చి 17 నెలలు దాటిన కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం కనకంజిలో ఉందని యాకూబ్ అన్నారు వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు ఇచ్చి కార్మికులకి అవసరం వచ్చిన సందర్భం బట్టి సెలవులు ఇవ్వాలని నెలకు 5 రోజులైనా సెలవు ఉన్నట్లయితే కార్మికులు ఫ్రీగా డ్యూటీ చేయడానికి వెసులుబాటు కలుగుతుందని అన్నారు కార్మికులకి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు అర్హులైన వారిని నియమించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అరుణ భవాని నాగమణి నిర్మల సుహాసిని సైదమ్మ వీరమ్మ జానమ్మ హేమలత సుధా ఉమా మల్లేశ్వరి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

# చిన్న ఆసరా... పెద్ద అండ









**అనంతపురం, ఆగస్టు 05 నవభూమి :**పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ–పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని.. ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు.ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పీ4 పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు.అనంతపురం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సి పి ఓ.అశోక్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే "బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరు–మీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి.. పీ4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పీ4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి." అని సీఎం సూచించారు.ఉద్యమస్ఫూర్తిగా పీ4 "ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పిచాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాగే ఫండ్ ఏ నీడ్ అనే అంశాన్ని కూడా పీ4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ కార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేను కూడా మార్గదర్శిగా పేరు నమోదు చేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆ కుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు ప్రజల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చాం. బాధితుల్ని తీసుకువచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. కర్నూలును వరదలు ముంచెత్తిన సమయంలో పిలుపు ఇవ్వగానే లక్షల మందిని ఆదుకున్నారు. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా" అని ముఖ్యమంత్రి అన్నారు.